
VEGA
JEWELLERS
దివిలోనైనా... భువిలోనైనా.. వేగ తోడుంటే
వివాహం వైభోగం అవుతుంది.
ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | USA
follow us vegajewellers

కలం కౌంటర్
KALAM COUNTER TELUGU DAILY
తెలుగు దినపత్రిక
సంపుటి : 9 సంచిక : 219
పేజీలు : 4 వెల రూ.4/-
Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor
శనివారం 10 జనవరి 2026

# మీ భూమి... మీ హక్కు

- ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టు రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు
- రైతుల భూములకు భరోసా ఇచ్చేందుకు ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు
- రీ-సర్వేలో తప్పులుంటే అధికారులపై చర్యలు తీసుకుంటాం
- పైసా ఇవ్వాల్సిన అవసరం లేదు... పెత్తనం భరించనక్కర్లేదు
- వివాదాలు సృష్టించే ప్రభుత్వం కాదు... పరిష్కరించే ప్రభుత్వం
- టెక్నాలజీతో ట్యాంపరింగ్ ఫ్రీ డాక్యుమెంట్లు భూములను లాక్కోలేరు... రికార్డులు తారుమారు చేయలేరు రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ సభలో సీఎం చంద్రబాబు












**తూర్పు గోదావరి జిల్లా/మండపేట,కలంకౌంటర్ :** మీ భూమి-మీ హక్కు. ఇదీ రైతులకు, భూయజమానులకు ప్రభుత్వం ఇచ్చే భరోసా అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రైతులకు వివాదాల్లేని క్లీన్ డాక్యుమెంట్లు ఇచ్చే దిశగా ప్రభుత్వం పని చేస్తోందని... ఆ దిశగానే భూముల రీ-సర్వే చేపడుతున్నామని సీఎం వెల్లడించారు. మండపేట నియోజకవర్గం, రాయవరంలో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు శుక్రవారం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన చంద్రబాబుకు మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు స్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా రాయవరంలోని వ్యవసాయ క్షేత్రంలో రైతులతో సీఎం ముఖాముఖి మాట్లాడారు. క్యూఆర్ కోడ్, విశిష్ట సంఖ్య ఉన్న, మీ భూమి..మీ హక్కు పేరిటి రైతులకు రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్న విధానాన్ని స్వయంగా పరిశీలించారు. క్యూఆర్ కోడ్ ద్వారా తక్షణం భూమి వివరాలు తెలుసుకునేలా పట్టాదారు పాస్ పుస్తకాలను రెవెన్యూ శాఖ ముద్రించిందని రైతులకు సీఎం వివరించారు. రైతులు, భూయజమానుల ఆస్తులకు భద్రత కల్పించేలా కొత్త టెక్నాలజీతో ట్యాంపరింగ్ చేసేందుకు వీళ్ళేకుండా పట్టాదారు పాస్ పుస్తకం తయారు చేసినట్టు చెప్పారు. రీసర్వే పూర్తైన 6688 గ్రామాల్లోని భూములకు సంబంధించి 22.33 లక్షల పాస్ పుస్తకాలు ముద్రించగా... ప్రస్తుతం వాటిని పంపిణీ చేస్తున్నట్టు రైతులతో సీఎం చెప్పారు. రైతులు, భూ యజమానులకు తప్పుల్లేని కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేసేలా అధికారులు, ప్రజాప్రతినిధులు శ్రద్ధ పెట్టాలని సీఎం సూచించారు. అనంతరం మీ భూమి- మీ హక్కు ప్రజావేదిక నుంచి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ..."పూర్వీకుల నుంచి సంక్రమించిన, స్వార్జితమైన భూమితో రైతులకు ఓ అనుబంధం ఉంది. కరోనా సమయంలో అంతా సెలవు తీసుకున్నారు. కానీ అందరికీ అన్నం పెట్టే రైతన్నకు సెలవే లేదు. అలాంటి రైతులకు చెందిన భూ పత్రాల విషయంలో గత పాలకులు పాస్ పుస్తకాల జారీకి సంబంధించి అక్రమాలు చేశారు. గత పాలకుల్ని, ప్రభుత్వాన్ని హెచ్చరించాను. కానీ వారి అహంకారం నెత్తికెక్కి మీ ఆస్తులపై ఆయన ఫోటో వేసుకున్నారు. పూర్వీకులు ఆర్జించిన భూమిపై నాటి పాలకుని ఫోటో ఏమిటి.? సరిహద్దు రాళ్లపై గత పాలకుని ముద్రలేమిటి? ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అంటూ ఓ చట్టాన్ని తెచ్చి వాళ్లకు నచ్చిన వాళ్ల ఆధీనంలోకి తీసుకువచ్చేలా చేశారు. దీనిని గతంలోనే తీవ్రంగా వ్యతిరేకించాను. మీ భూముల వివరాలన్నీ గత పాలకుల అనుచరులు అమెరికాలో పెట్టుకున్నారు. కూటమి అధికారంలోకి రాకపోతే ప్రజల భూములన్నీ కాజేసేందుకు కుట్రపన్నారు. నిన్నా మొన్నా రాజకీయాల్లోకి వచ్చిన వ్యక్తులు చాలా ప్రమాదకరమైన ఆలోచన చేశారు. రైతుల భుంలపై వేరేవాళ్ల ఫోటోలెందుకని ప్రశ్నించాను. ప్రభుత్వంలోకి వచ్చాం... రాజముద్ర వేసి పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చాం. గత పాలకులు తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేస్తూ రెండో సంతకమే పెట్టాను. భూమి అనేది రైతుకు ఆస్తి మాత్రమే కాదు ఓ విశ్వాసం, కుటుంబంతో కలిసిపోయిన సెంటిమెంట్. గతంలో భూమి ఇవ్వకపోతే దానిని 22 ఏ రికార్డుల్లో పెట్టేశారు. అందుకే ప్రజలు ఆలోచించి సమయం వచ్చినప్పుడు చూద్దామని బ్యాలెట్ ద్వారా తగిన బుద్ధి చెప్పారు. ఏపీ ప్రాంతంలో ఉన్న రికార్డులు అన్నీ పక్కాగా ఉన్నాయి. తెలంగాణా ప్రాంతంలో ఎక్కువ భూవివాదాలే. మున్సబు, కరణాల వ్యవస్థను రద్దు చేసి ఎన్టీఆర్ రైతులకు, భూ యజమానులకు మేలు చేశారు. ఈ వ్యవస్థ రద్దైనప్పుడు తెలంగాణాలో పండుగ చేసుకున్నారు. గత పాలకుల తీరు కారణంగా ఎక్కడకు వెళ్లినా భూ వివాదాలకు సంబంధించిన పిటిషన్లే వస్తున్నాయి. ఈ వివాదాలను పరిష్కరించేందుకు సంకల్పించి మీ వద్దకు వచ్చాను."అని సీఎం చెప్పారు.

**గ్రామ సభల్లో ఆమోదం... ఆ తర్వాతే పాస్ పుస్తకాలు...** "తహసీల్దారు కార్యాలయంలో కాదు... గ్రామసభలు నిర్వహించి పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయాలని ఆదేశించాను. ఎక్కడా మోసం జరక్కుండా, వివాదాలకు తావివ్వకుండా రాజముద్రతో మీ భూమి- మీహక్కు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తున్నాం. పద్ధతి ప్రకారం రీసర్వే చేయించి.. రికార్డులు అన్నీ అత్యంత సురక్షితంగా ట్యాంపర్ చేయలేని విధంగా భద్రపరుస్తున్నాం. భూ రికార్డులు ట్యాంపర్ చేయకుండా బ్లాక్ చెయిన్ టెక్నాలజిని వినియోగిస్తున్నాం. జారీ చేసిన పట్టాదారు పాస్ పుస్తకంపై క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే చాలు మీ రికార్డు వచ్చేస్తుంది. ప్రభుత్వం ముద్రించిన పట్టాదారు పాస్ పుస్తకంతో మీ ఆస్తిపై మీకు పూర్తి భరోసా వస్తుంది. సర్వే చేసిన రికార్డులను మరోమారు తనిఖీ చేసి రైతులు చెప్పిన వివరాలు కూడా నమోదు చేసుకుంటున్నాం. ఈకేవైసీ పూర్తి అయ్యాకే పాస్ పుస్తకం ముద్రించి జారీ చేస్తాం. ఎక్కడా అవినీతి లేకుండా, పెత్తనం లేకుండా మీ భూమి - మీ హక్కు పట్టాదారు పాస్ పుస్తకాలను గ్రామ సభ ద్వారా ఇస్తున్నాం. ఈ పట్టాదారు పాస్ పుస్తకాలను జారీ చేసే విషయంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రజాప్రతినిధులు, అధికారులు బాధ్యత తీసుకోవాలి. క్షత్రస్థాయి వరకూ రీసర్వే పూర్తైన గ్రామాల్లో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ జరగాలి. ఓ యజ్ఞం తరహాలో ఈ పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు, భూ యజమానులకు అందించాలని కోరుతున్నాం. జారీ అయిన పాస్ పుస్తకాల్లో తప్పులు దొర్లితే నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వం ఉన్నదే వివాదాలు పరిష్కరించడానికి. గత పాలకుడు రూ.660 కోట్ల సర్వే రాళ్లపై బొమ్మలు ముద్రించడానికి ఖర్చు పెట్టాడు. పట్టాదారు పాస్ పుస్తకాలపై ఆయన ఫోటో వేసుకోడానికి రూ.22 కోట్లు ఖర్చు చేశారు. 77 లక్షల సర్వే రాళ్లపై అతని ఫోటో వేయించుకున్నారు. వాటన్నిటినీ సరి చేయించాం. ఆర్వోఆర్, ఎఫ్ లైన్ లాంటి రికార్డులను ప్రక్షళన చేస్తున్నాం. బలవంతంగా 22ఏ జాబితాలో పెట్టేసిన భూములను నిషేధిత జాబితా నుంచి తొలగిస్తున్నాం. భూయజమానులకు ప్రయోజనం కల్పించేలా నాలా చట్టాన్ని రద్దు చేశాం. జాయింట్ కలెక్టర్ల వద్ద మాత్రమే ఉండిపోయిన కొన్ని అధికారాలను వికేంద్రీకరించాం. గతంలో కొందరు స్వార్థంతో, లాలూచీ రాజకీయాలతో భూములు కొట్టేసేందుకు ప్రయత్నాలు చేశారు. ఇప్పుడు మళ్లీ రీసర్వే చేసి 6688 గ్రామాల్లో

- 2లో

# పిఠాపురాన ముందస్తు సంక్రాంతి కాంతులు

- మూడు రోజుల వేడుకలకు శ్రీకారం చుట్టిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- సీమంతం, భోగి పళ్ల మహోత్సవాల్లో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి






- 4లో


# ఏపీలో టెట్ ఫలితాలు వచ్చేశాయ్!

- ఏపీ టెట్ 2025 ఫలితాలు అధికారికంగా విడుదల
- మొత్తం 39.27 శాతం మంది అభ్యర్థులు ఉత్తీర్ణులు
- పరీక్షకు హాజరైన వారిలో 97,560 మంది అర్హత
- అధికారిక వెబ్‌సైట్లతో పాటు వాట్సాప్ ద్వారా కూడా ఫలితాలు
- ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయుల్లో 47.82 శాతం మంది పాస్



**అమరావతి,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ అర్హత పరీక్ష (ఏపీ టెట్-2025) ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయి. ఈ పరీక్షలో మొత్తం 39.27 శాతం మంది అభ్యర్థులు మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. గత ఏడాది డిసెంబర్ 10 నుంచి 21 వరకు ఈ పరీక్షలను నిర్వహించిన సంగతి తెలిసిందే. ఏపీ టెట్ కన్వీనర్ వెంకట కృష్ణారెడ్డి ఫలితాల వివరాలను మీడియాకు వెల్లడించారు. టెట్‌కు మొత్తం 2,71,692 మంది దరఖాస్తు చేసుకోగా, 2,48,427 మంది పరీక్షకు హాజరయ్యారు. వీరిలో 97,560 మంది అర్హత సాధించినట్లు ఆయన తెలిపారు. ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయుల్లో ఉత్తీర్ణత శాతం కాస్త మెరుగ్గా నమోదైంది. పరీక్షకు హాజరైన 31,886 మంది ఇన్‌సర్వీస్ టీచర్లలో 15,239 మంది (47.82 శాతం) పాసయ్యారు. ప్రాథమిక కీ విడుదల తర్వాత అభ్యర్థుల నుంచి అందిన అభ్యంతరాలను నిపుణుల కమిటీతో పరిశీలించి, తుది కీతో పాటు ఫలితాలను ప్రకటించినట్లు అధికారులు తెలిపారు. అభ్యర్థులు తమ ఫలితాలను aptet.apcfss.in ... cse.ap.gov.in వంటి అధికారిక వెబ్‌సైట్ల ద్వారా తెలుసుకోవచ్చు. వీటితో పాటు 9552300009 అనే వాట్సాప్ నంబర్‌కు మెసేజ్ పంపి కూడా ఫలితాలను పొందవచ్చని సూచించారు.

VAARAHI
SILKS
Threads of Luxury, Woven with love...



Patola Banaras | Kanjeevaram | Paithani | Organza | Chikankari | Soft Pattu | Muslin
Bandhini | Kanchi Tissue | Crush Tissue | Designer Tussar | Georgette | Fancy | Ikkat
VAARAHI SILKS Ph. 91000 03343 | www.vaarahisilks.com
Road No. 36, Jubilee Hills | Road No.1, Kukatpally.
SCAN TO FOLLOW US ON
INSTAGRAM FACEBOOK

RASRIN®
TRUSTED MORE THAN 23 YEARS
10 MINUTES TO CLEAR CLOGS




NO MORE
DRAIN
CLOGS
SHOP NOW
www.rasrin.com
blinkit Flipkart

## టీడీపీ సీనియర్ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే యార్లగడ్డ



**గన్నవరం,కలంకౌంటర్ :** బాపులపాడు మండలం మల్లవల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యనమదల వెంకయ్యరావు తీవ్ర అస్వస్థతకు గురై అనారోగ్యం పాలయ్యారు. ఈ విషయం తెలుసుకున్న గన్నవరం ఎమ్మెల్యే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు గురువారం మల్లవల్లిలోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. వెంకయ్యరావు ఆరోగ్య పరిస్థితిని ఆయన కుటుం బ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్య లకు ధైర్యం చెప్పారు. పార్టీ కోసం ఎంతో కాలంగా సేవలందిస్తున్న సీనియర్ నాయకులకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుం దని భరోసా ఇచ్చారు. ఏ అవసరం వచ్చినా తన వంతు సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. బాపులపాడు మండల టీడీపీ అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, మల్లవల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు అక్కినేని ధర్మారావుతో పాటు నాయకులు అక్కినేని కృష్ణాజీ, పుట్టా సురేష్, ముvvా వేణుగోపాల్, వేగిరెడ్డి పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో మెరుగైన ఫలితాల సాధనే లక్ష్యం: ఎస్టీయు



**కర్లపాలెం (బాపట్ల జిల్లా),కలంకౌంటర్ :** పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో విద్యార్థిని విద్యార్థులు మెరుగైన ఫలితాల సాధనే లక్ష్యంగా ఎస్ టి యు రూపొందించిన ఎస్ ఎస్ సి స్టడీ మెటీరియల్ ను కర్లపాలెం మండలం గణపవరం, చింతయపాలెం ఉన్నత పాఠశాలలో దాతలు వై గుడేరంకయ్య, పి వెంకట్రావు, బి నాగరాజు,పి పరిశుద్ధ రావు,ఓ శ్రీనివాసరావు,బి వెంకటేశ్వర్లు ఆర్థిక సహకారముతో పిల్లలకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది . ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల పిల్లలు చదువులో ముందు ఉండాలన్న సంకల్పంతో నిష్ణాతులైన ఉపాధ్యాయులచే బ్లూ ప్రింట్ ఆధారంగా 100 కు 100% మార్కుల సాధనే లక్ష్యంగా రూపొందించిన ఈ స్టడీ మెటీరియల్ విద్యార్థులకు మంచి ఉపయోగకరమైనదని అన్నారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.శ్రీనివాసరావు గారుగణపవరం లో మరియు ఎస్.వేణుమాధవ్ గారు చింతయపాలెంలో బుల్లెట్ కి పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.టి.యు. బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతా వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యాయ వాణి కన్వీనర్ ఎన్ బి సుభాని, జిల్లా ఉపాధ్యక్షులు బి.నాగరాజు, కర్లపాలెం మండల అధ్యక్ష, కార్యదర్శిలు వై. గుడేరంవెంకయ్య,ఓ.శ్రీనివాసరావు, ఆర్థికకార్యదర్శి బి.సుబ్బారావు, సీనియర్ నాయకులు పి.వెంకటరావు, పి.పరిశుద్ధ రావు, పి. రామారావు, ఎన్. శ్రీనివాసరావు, శేషుబాబు, రత్న రమేష్ బాబు,రామ్ చంద్, కోదండరాం, ఏడుకొండలు, చెంచు రామారావు, శ్రీనివాసరాజు, మస్తానమ్మ,సంధ్యా దేవి, సురేంద్ర, శ్రీహరి, విజయరాజు, అర్జున్ రావు, లక్ష్మ తిరుపతమ్మ, పద్మా,నాగరాజు, పుష్పవేందర్ రెడ్డి ,తదితర ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భవానీ ద్వీపంలో సంప్రదాయ కళా వైభవం

- రెండో రోజు ఘనంగా ఆవకాయ్.. సినిమా, సంస్కృతి, సాహిత్యాల అమరావతోత్సవం





**విజయవాడ,కలంకౌంటర్ :** ఆవకాయ్.. సినిమా, సంస్క ృతి, సాహిత్యాల అమరావతోత్సవం రెండో రోజు భవానీ ద్వీపంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలు నగర ప్రజలు, పర్యాటకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సంప్రదాయ కళలకు వేదికగా నిలిచిన ఈ కార్యక్ర మాలు సాంస్క ృతిక వైభవాన్ని ప్రతిబింబించాయి. ఈ సందర్భంగా నిర్వహించిన మార్షల్ ఆర్ట్స్ శిక్షణ శిబిరం ప్రేక్షకులను ఉత్సాహపరిచింది. యువత ప్రదర్శించిన నైపుణ్యం అందరినీ ఆకర్షించింది. అలాగే, ప్రసిద్ధ నగాడా వాయిద్య కళాకారుల ప్రదర్శన ఉర్రూతలూగించి, కార్యక్రమానికి ప్రత్యేక శోభను తీసుకువచ్చింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పాల్గొని కళాకారులను అభినందించారు. అనంతరం కలెక్టర్ స్వయంగా సరదాగా నగాడా వాయిద్యం వాయించి ప్రేక్షకులను అలరించారు. సంప్రదాయ కళల పరిరక్షణలో ఇలాంటి ఉత్సవాల పాత్ర ఎంతో ముఖ్యమని ఆయన పేర్కొ న్నారు.సాంస్క ృతిక వారసత్వాన్ని భావితరాలకు చేరవేయాలనే ఉద్దేశంతో నిర్వహిస్తున్న అమరావతోత్సవం ప్రజల్లో మంచి స్పందన పొందుతోందని నిర్వాహకులు తెలిపారు. మరిన్ని ఆకర్షణీయమైన కార్యక్రమాలకు ఈ ఉత్సవాలు వేదిక కానున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# డైరీ రంగం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక

- మహిళా సాధికారత, గ్రామీణ ఉపాధులకు డైరీ రంగం ప్రధాన ఆధారం
- డైరీ రంగాన్ని లాభదాయకంగా మార్చడంలో ఇండియన్ డైరీ అసోసియేషన్ కీలక పాత్ర
- వ్యాపారంతో పాటు సామాజిక సేవలోనూ నారా భువనేశ్వరి గారు విశేష కృషి చేస్తున్నారు
- కేరళలో సదరన్ డైరీ అండ్ ఫుడ్ కాన్క్లేవ్--2026 లో ప్రసంగించిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు





**కేరళ, కలంకౌంటర్ :** గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు డైరీ రంగం వెన్నెముకగా నిలుస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. కేరళ రాష్ట్రంలోని కోజికోడ్ ప్రాంతంలో సదరన్ డైరీ అండ్ ఫుడ్ కాన్క్లేవ్--2026 కార్యక్రమానికి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శుక్రవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా పాడి పరిశ్రమ ఉత్పత్తులను పరిశీలించి సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రైతులకు నిత్య ఆదాయం, మహిళా స్వయం సహాయక సంఘాలకు ఉపాధి కల్పించడంలో డైరీ రంగం కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. చిన్న, సన్నకారు రైతులకు పశుపోషణ ఆర్థిక భద్రతనిచ్చే మార్గంగా మారిందని, పాల ఉత్పత్తి ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు విస్తరిస్తున్నాయని తెలిపారు. ప్రాచీన కాలం నుంచే పశు పోషణ మరియు డైరీ రంగం భారతీయ నాగరికత యొక్క ఆర్థిక, సామాజిక మరియు సాంస్కృతిక జీవితంలో కీలక పాత్ర పోషిస్తూ వస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యంగా డైరీ రంగం జాతీయ ఆర్థిక వ్యవస్థకే కాకుండా గ్రామీణ జీవనోపాధులకు, మహిళా సాధికారతకు మరియు పోషకాహార భద్రతకు కూడా ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తోందన్నారు. అందువల్ల ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం మరియు శాస్త్రీయ అభివృద్ధులను అన్వయిస్తూ డైరీ రంగాన్ని మరింత బలోపేతం చేయడం మన అందరి సమిష్టి బాధ్యత అని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. డైరీ రంగాన్ని మరింత లాభదాయకంగా, సార్ధకంగా మార్చేందుకు శాస్త్రీయ మరియు సాంకేతిక పురోగతిని సమన్వయం చేస్తూ రంగాన్ని శక్తివంతం చేస్తున్న ఇండియన్ డైరీ అసోసియేషన్ చేసిన కృషిని మంత్రి హృదయపూర్వకంగా అభినందించారు. సదరన్ డైరీ అండ్ ఫుడ్ కాన్క్లేవ్--2026 గొప్ప విజయాన్ని సాధించి, దేశ డైరీ రంగం పురోగతికి గణనీయమైన తోడ్పాటు అందిస్తుందని ఆకాంక్షించారు. ఫెలిసిటేషన్‌కు సరైన వ్యక్తిని ఎంపిక చేసినందుకు కూడా ఇండియన్ డైరీ అసోసియేషన్‌ను అభినందిస్తూ ధన్యవాదాలు తెలిపారు. శ్రీమతి నారా భువనేశ్వరి గారు , హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ వైస్ చైర్‌పర్సన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్, అలాగే ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ అని మంత్రి పేర్కొన్నారు. మూడు దశాబ్దాల కృషి మరియు దూరదృష్టి గల నాయకత్వంతో హెరిటేజ్ ఫుడ్స్ భారతీయ డైరీ రంగంలో అగ్రగామిగా నిలిచిందన్నారు. ఆమె నాయకత్వంలో, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ (IOD) ద్వారా ప్రతిష్ఠాత్మక గోల్డెన్ పీకాక్ అవార్డు ఫర్ ఎక్సలెన్స్ ఇన్ కార్పొరేట్ గవర్నెన్స్‌ను హెరిటేజ్ ఫుడ్స్ మూడు సార్లు పొందిందని మంత్రి గుర్తు చేశారు. నారా భువనేశ్వరి గారు కేవలం విజయవంతమైన వ్యాపారవేత్త మాత్రమే కాకుండా, దయాగుణాలు కలిగిన ఉత్తమ మానవీయ విలువలు గల వ్యక్తి కూడా అని అన్నారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీగా, విద్య, ఆరోగ్యం, మహిళా మరియు యువజన అభివృద్ధి, విపత్తు సహాయం వంటి రంగాల్లో వెనుకబడిన వర్గాల సాధికారత కోసం ఆమె అంకితభావంతో సామాజిక సేవ చేస్తూ ఉన్నారని మంత్రి అచ్చెన్నాయుడు ప్రశంసించారు.

## బిఆర్ ఆక్స్ఫర్డ్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు





**కందుకూరు, కలంకౌంటర్ :** పట్టణం పామూరు రోడ్డులోని బి.ఆర్ ఆక్స్ఫర్డ్ ఒలంపియాడ్ పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ వస్త్రధారణతో పాఠశాల ప్రాంగణంలో ఆకర్షణీయంగా అలంకరించారు.రంగురంగుల రంగవల్లులతో ప్రాంగణమంతా కళకళలాడింది.బాలబాలికలపై భోగిపళ్లు పోసి యాజమాన్యం, ఉపాధ్యాయులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు మాట్లాడుతూ..చేతికి వచ్చిన ధాన్యానికి కృతజ్ఞతగా రైతుల శ్రమకు ప్రతిఫలంగా జరుపుకునే పండుగే సంక్రాంతి అని పేర్కొన్నారు. ఇది రైతుల పండుగ కావడంతో అందరికీ శుభాలు,ఆనందాన్ని తీసుకురావాలని ఆకాంక్షించారు. పాఠశాల డైరెక్టర్ జి.బాల భాస్కర రావు మాట్లాడుతూ.. భోగి మంటలు చలిని పారద్రోలుతూ కొత్తదనాన్ని ఆహ్వానిస్తాయని తెలిపారు. సాంప్రదాయాలు, సంబరాలతో జరుపుకునే ఈ పండుగ ప్రతి ఒక్కరికీ శుభాలను అందించాలని ఆకాంక్షస్తూ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ బి. నరేంద్ర బాబు, డీన్, ప్రిన్సిపాల్స్,తదితర ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మీ భూమి... మీ హక్కు

(మొదటిపేజీ తరువాయి)

గ్రామసభలు కూడా నిర్వహించాం. వివాదాలు పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నాం. సబ్ డివిజన్ ఫీజు కూడా మాఫీ చేశాం. కుటుంబాల మధ్య తగాదాలతో ఆస్తుల వివాదాలు తలెత్తుతున్నాయి."అని ముఖ్యమంత్రి చెప్పారు.

**గోదావరి అందాలు... పర్యాటక ప్రాంతాలు..**

"పర్యాటకంగా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నాం. జగ్గన్న పేట ప్రభల తీర్థాన్ని కూడా రాష్ట్ర పండుగగా ప్రకటించాం. సంక్రాంతికి కోడిపందెలు మన సంప్రదాయమే. కానీ జూదాలు వద్దు. మన వారసత్వాన్ని పరిరక్షించుకుందాం. జూదాల ద్వారా దానిని బలహీన పర్చుకోవద్దు. జగ్గన్న పేట ప్రభల ద్వారా శివుని ప్రతిరూపం. వాడపల్లి, కాట్రేని కోన, భీమవరం, నల్లజర్ల, మేదునూరు, ముమ్మిడివరం, మొగల్తూరు, పాలకొల్లు, గంగాలకురవు అగ్రహారం, పుల్లేటి కుర్రు ప్రభల ద్వారా మన సంస్కృతి పరిఢవిల్లుతోంది. ప్రకృతి, ప్రజల మధ్య ఉన్న బంధం ఈ ప్రభల ద్వారా వెలుగు చూస్తోంది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించి వారసత్వాన్ని కాపాడుతున్నాం. చరిత్రలో నరకాసురుడిని వధిస్తే దీపావళి జరుపుకుంటున్నాం. నరకాసురుడి పాలన రాకూడదని.. మంచికి చెడుకి వ్యత్యాసం తెలుసుకునేలా ఈ దీపావళి చేసుకుంటున్నాం. భోగి, సంక్రాంతి, కనుమ పండుగల్ని ఎంతో వేడుకగా నిర్వహించుకుంటున్నాం. ప్రకృతిని ఆరాధించటం మన సంప్రదాయం. గోదావరి పుష్కరాలను వరుసగా మూడో మారు సీఎంగా నిర్వహించే అదృష్టం నాకు వచ్చింది."అని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

## టీటీడీని అభినందించిన సీఎం చంద్రబాబు




**అమరావతి,కలంకౌంటర్ :** తిరుమలలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించినందుకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ), జిల్లా యంత్రాంగాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. భక్తులు ఎంతో పవిత్రంగా భావించే ఉత్తర ద్వార దర్శనం కోసం చేసిన ఏర్పాట్లు అద్భుతంగా ఉన్నాయని ఆయన ప్రశంసించారు. డిసెంబర్ 30 నుంచి జనవరి 8వ తేదీ వరకు కల్పించిన ఉత్తర ద్వార దర్శనంలో మొత్తం 7.83 లక్షల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారని సీఎం తెలిపారు. దర్శనం చేసుకున్న వారిలో 97 శాతం మంది సామాన్య భక్తులే ఉండటం ఎంతో సంతోషకరమని, ఇది అభినందనీయమని పేర్కొన్నారు. క్యూలైన్ల పర్యవేక్షణ, అన్నప్రసాదం అందించడం నుంచి భక్తులకు కల్పించిన ప్రతి సౌకర్యంలోనూ యంత్రాంగం తీసుకున్న జాగ్రత్తలు మంచి ఫలితాలను ఇచ్చాయని చంద్రబాబు కొనియాడారు. శ్రీవారి భక్తులు పూర్తి సంతృప్తి చెందేలా వైకుంఠ ఏకాదశిని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. అదే సమయంలో, తిరుమల పుణ్యక్షేత్రం పవిత్రతను కాపాడేందుకు భక్తులు కూడా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ముందే వచ్చి సంక్రాంతి

## - వేడుకల్లో పాల్గొన్న ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల









**మచిలీపట్నం,కలంకౌంటర్ :** భోగి మంటలు.. గొబ్బెమ్మలు.. పాల పొంగళ్ళు.. హరిదాసుల కీర్తనలు.. గంగిరెద్దుల విన్యాసాలు.. విద్యార్థులు వేసిన రంగురంగుల సంక్రాంతి ముగ్గులు.. బొమ్మల కొలువు.. కోలాట భజనలు.. పతంగుల అలంకారం.. ఫుడ్ ఫెస్ట్ వంటి కార్యక్రమాలతో నగరంలోని జవ్వారుపేటలోని శ్రీ వేంకటేశ్వర హైస్కూల్ శుక్రవారం సందడిగా మారింది. శనివారం నుంచి స్కూల్‌కు సంక్రాంతి సెలవులు కావడంతో స్కూల్ యాజమాన్యం శుక్రవారమే సంక్రాంతి వేడుకలను స్కూల్ ఆవరణలో అత్యంత వైభవంగా, ఆనందోత్సవాల మధ్య నిర్వహించారు. ముఖ్యంగా విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో ఈ వేడుకల్లో పాల్గొనగా మరి కొంత మంది విద్యార్థులు శ్రీకృష్ణుడు-- గోపిక, హరిదాసుల వేషధారణలో అలరించారు. ఈ ఉత్సవాలకు ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్, హిందూ విద్యాసంస్థల చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, విద్యాసంస్థల డైరెక్టర్ అన్నపూర్ణ, మహిళా కళాశాల ప్రిన్సిపల్ భారతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కొనకళ్ళ చిన్నారులకు భోగి పళ్ళు పోసి, పాల పొంగళ్లు, గంగిరెద్దుల విన్యాసాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిరులు కురిపించే సంక్రాంతి పర్వదినాన్ని తెలుగు వారు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. సిరిసంపదలకు, భోగభాగ్యాలకు ఈ పండగ అద్దం పడుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని స్కూల్ ప్రిన్సిపల్ ఎం సత్యనారాయణ, ఉపాధ్యాయులు పర్యవేక్షించారు.

# ఘనంగా చండీహెూమం, కోటి కుంకుమ అర్చన... రేపేముగింపు..





**మచిలీపట్నం, కలంకౌంటర్ :** స్థానిక కాలేఖాన్ పేట, శ్రీ రసలింగేశ్వర స్వామి వారి దేవాలయ ము నందు, శ్రీ చండీ పూర్వక కోటి కుంకుమార్చన కార్యక్రమం ఏడవ రోజు శుక్రవారం, అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మచిలీపట్నం పరిసర ప్రాంత గ్రామ ప్రజలు ముఖ్యంగా మహిళలు పెద్ద సంఖ్యలో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుర ప్రముఖులు, మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు శ్రీలంకి శెట్టి బాలాజీ ఈ కార్యక్రమానికి విచ్చేసి, భక్తులను ఉద్దేశించే ప్రసంగిస్తూ, ఇటువంటి కార్యక్రమాలు తరచుగా జరగాలని, మహిళలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అతి పవిత్రమైన చండీ హెూమం కోటికుంకుమార్చన జరగడం నగరానికి మంచిదని బాలాజీ అన్నారు ధనుర్మాసంలో పెద్ద ఎత్తున ఈ పూజా కార్యక్రమాలు జరగటం పాల్గొనడం ఆదర్శప్రాయమని బాలాజీ అన్నారు. హిందువులకు సంక్రాంతి పెద్ద పండుగని సంస్కృతి సాంప్రదాయాలకు నిలువుటద్దమని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో 150 కేజీల పాదరసంతో ఉన్న ఏకైక శివలింగం మచిలీపట్నంలో ఉండటం ప్రజల అదృష్టమని అన్నారు ఈ కార్యక్రమంలో, బ్రహ్మశ్రీ జ్యోస్తుల బాలకృష్ణ గారు, పొక్కునూరి హరినాథ్ అవధాని, ఇటికాల చంద్రశేఖర్ లతోపాటు, పోతుకుచి ఆంజనేయ కుమార్, ఆలయ అర్చకులు, బ్రహ్మశ్రీ ఫణి కిరణ్ శర్మగారు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్, శ్రీమతి సిహెచ్ లక్ష్మప్రసన్న పాల్గొన్నారు. రసలింగేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ, శ్రీ దత్త సాయి మందిర కమిటీ వారు విశేష సేవలు అందించరు.. శనివారం సాయంత్రం 6 గంటలకు, శ్రీ రసలింగేశ్వర స్వామి వారి కళ్యాణ మహెూత్సవము జరుపుతున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు.

# ఆత్మనిర్భర్ భారత్ నినాదం సాకారం దిశగా దేశ మైనింగ్ రంగం అభివృద్ధి చేసుకుందాం

- మైనింగ్ రంగంలో ప్రపంచ దేశాలపై ఆధారపడే పరిస్థితిని మారుద్దాం
- క్రిటికల్ మినరల్స్ రంగంలో వేల్యూ యాడెడ్ పరిశ్రమలు రావాలి
- ఏపీ ఇసుక నిర్వహణ వ్యవస్థకు సిల్వర్ అవార్డు' ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం
- గుజరాత్‌లో మంత్రి కొల్లు రవీంద్ర





**గుజరాత్,కలంకౌంటర్ :** దేశానికి అవసరమైన క్రిటికల్ మినరల్స్ కోసం ప్రపంచంపై ఆధారపడకుండా ఇక్కడే తయారు చేసుకున్నపుడే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన స్వయం సమృద్ధి, ఆత్మనిర్భర్ భారత్ నినాదం సాకారం చేసుకునే అవకాశం కలుగుతుందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో జాతీయ మైనింగ్ మంత్రుల కాన్ఫరెన్స్- 2026లో కేంద్ర గనులు మరియు బొగ్గు శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన సమయంలో, మైనింగ్ రంగం అనేక సవాళ్లు ఎదురయ్యాయి. గనుల శాఖ సామర్థ్యాన్ని పెంచడంతో పాటుగా పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూనే ఆదాయం పెందచేందుకు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నాం. 2025ఉ26 ఆర్థిక సంవత్సరంలో 41 ప్రధాన ఖనిజ బ్లాకులకు నిట్ లను జారీ చేశాం. 10 ప్రధాన ఖనిజ బ్లాకులను విజయవంతంగా వేలం నిర్వహించాం. 2015 తర్వాత ఒక ఆర్థిక సంవత్సరంలో ఇంత మొత్తంలో వేలం నిర్వహించడం ఇదే. ఏప్రిల్ 2025లో 'ఆంధ్రప్రదేశ్ మైనర్ మినరల్ పాలసీ'ని తీసుకొచ్చాం. ఇందులో భాగంగా.. వేలం మరియు దరఖాస్తు విధానం ఒకేసారి అమలు చేయడం, ప్రీమియం చెల్లింపులకు వాయిదా పద్ధతి, లీజు కాలపరిమితి పెంపు, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పెనాల్టీ కేసుల కోసం 'వన్-టైమ్ సెటిల్మెంట్ల విధానం, ఆన్ లైన్ ద్వారా లీజు ప్రక్రియ మొత్తం నిర్వహించడం, వ్యర్థ పదార్థాల పునర్వినియోగానికి ప్రోత్సాహకాలు అందించడం వంటి సంస్కరణలు తీసుకొచ్చాం. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 'ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేశాం. నిర్వహణ ఖర్చులను మాత్రమే వసూలు చేస్తూ ఇప్పటి వరకు 200 లక్షల టన్నులకు పైగా ఇసుకను అందించాం. దీనివల్ల సామాన్యులకు ఇసుక అందుబాటులోకి రావడంతో భవన నిర్మాణ రంగం బలోపేతమైంది. ఏపీ ఇసుక నిర్వహణ వ్యవస్థకు ఉత్తమ పాలన విభాగంలో స్కాచ్ సిల్వర్ అవార్డు' లభించడం కూటమి ప్రభుత్వ నిర్ణయాలకు నిదర్శనం. రాష్ట్ర స్థూల విలువ జోడింపు (+వా)లో మైనింగ్ రంగం వాటా 1.83 శాతం నుండి 2.41 శాతానికి పెరిగింది. ఇది ఖనిజ అభివృద్ధిలో ప్రభుత్వ పారదర్శకమైన విధానాలకు నిలువుటద్దం. ఈ నేపథ్యంలో, మైనింగ్ రంగంలో జాతీయ ప్రాధాన్యతలను కూడా గుర్తించాల్సిన అవసరం ఉంది. 'నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ల రెన్యూవబుల్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ మొబిలిటీ, ఎలక్ట్రానిక్స్ మరియు రక్షణ రంగాలకు అవసరమైన ఖనిజాలపై భారతదేశం దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అంతర్జాతీయంగా క్రిటికల్ మినరల్స్ సరఫరాలో ప్రస్తుతం చైనా అగ్రస్థానంలో ఉంది. అందువలన మన దేశంలో ఉన్న అపారమైన ఖనిజ వనరులను సద్వినియోగం చేసుకోవడం ద్వారా దేశీయంగా మైనింగ్ నిర్వహణ, ప్రాసెసింగ్ మరియు విలువ జోడింపు ప్రక్రియలపై దృష్టి పెట్టడం అత్యంత అవసరం. భారతదేశ తీరప్రాంత ఇసుక ఖనిజ వనరులలో మూడవ వంతు ఆంధ్రప్రదేశ్‌లోనే ఉన్నాయి. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో ప్రాసెసింగ్ పార్కును ప్రకటించడం అభినందనీయం. ముడిసరుకు లభ్యత, ఓడరేవుల సౌకర్యాలు మరియు ఎదుగుతున్న పారిశ్రామిక క్లస్టర్లను పరిగణనలోకి తీసుకుని, మచిలీపట్నంలో 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ల మరియు వ్యూహాత్మక నిల్వ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని వినమ్రంగా కోరుతున్నాం. మేకిన్ ఇండియా నినాదంతో ముందుకు వెళ్తున్న మన దేశానికి ఈ నిర్ణయం అత్యంత ప్రోత్సాహకరంగా నిలుస్తుంది. ముఖ్యంగా లోతైన ఖనిజాల విషయంలో అన్వేషణ మరియు ప్రాసెసింగ్ సంయుక్తంగా నిర్వహించాల్సిన అవసరం ఉంది. కొత్త ఖనిజాలను చేర్చడం, లీజు విస్తీర్ణాన్ని ఒకసారి పొడిగించడం మరియు కొన్ని ముందస్తు అనుమతులను తొలగించడం వంటి నిర్ణయాలు అత్యుత్తమ ఫలితాలు అందిస్తాయి. మైనింగ్ ప్రాసెసింగ్ పార్కుల ఏర్పాటు కూడా మరింత తోడుగా నిలుస్తుందని భావిస్తున్నాను. అధిక గ్రేడ్ ఖనిజాలు తగ్గిపోతున్న తరుణంలో ప్రాసెసింగ్ సాంకేతికతలే కీలక మార్పులను తెస్తాయి. కాబట్టి, మైనింగ్ విధానంలో 'విలువ జోడింపు' కేంద్ర బిందువుగా ఉండాలి. ఈ సందర్భంగా రాష్ట్రంలో వేల్యూ యాడెడ్ పరిశ్రమలలో పెట్టుబడులు పెట్టే ఏజెన్సీలకు, ప్రధాన ఖనిజాల వేలంలో 'రైట్ ఆఫ్ ఫస్ట్ రిఫ్యూజల్ల కల్పించే అంశాన్ని తగిన రక్షణలతో పరిశీలించవలసినదిగా కేంద్ర ప్రభుత్వానికి విన్నవించారు. గనుల వేలం వేయడం మాత్రమే కాకుండా, అవి ఉత్పత్తి దశకు చేరుకున్నప్పుడే అసలైన ఫలితం ఉంటుంది. అనుమతులను వేగవంతం చేయడానికి మరియు గనుల నిర్వహణను సులభతరం చేయడానికి బలమైన 'సింగిల్ విండో డిజిటల్ సిస్టమ్ల అవసరం. దేశ వ్యాప్తంగా నిలిచిపోయిన గనుల విషయంలో ఆచరణాత్మకమైన మరియు సానుకూల దృక్పథంతో వ్యవహరించడం ముఖ్యం. మైనింగ్ కార్యకలాపాలకు వివిధ అనుమతులు, మౌలిక సదుపాయాలు, ఆర్థిక వనరులు మరియు ప్లాంట్ సంసిద్ధత అవసరం. నిలిచిపోయిన గనులను పునరుద్ధరించడానికి ప్రస్తుతం ఉన్న ఒక ఏడాది సడలింపును రద్దు చేయాలని కేంద్ర గనుల శాఖ ప్రతిపాదించినట్లు తెలిసింది. అందుకు బదులుగా, గనులు ఎందుకు నిలిచిపోయాయనే అంశాన్ని కేసుల వారీగా పరిశీలించి, వాటిని పునరుద్ధరించడానికి ఒక కార్యాచరణను రూపొందించడం మెరుగైన ఉత్పత్తికి తోడ్పాటు అందించినట్లు అవుతుందని భావిస్తున్నాను. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గతంలో 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ల విధానంతో పని చేస్తే.. ప్రస్తుతం 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ల విధానంతో పాలనలో పారదర్శకత, వేగం పెంచారని చెప్పడానికి గర్వంగా ఉంది. రాబోయే మూడేళ్లలో గరిష్టంగా ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించి, 20 లక్షల ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో పని చేస్తున్నాం. 2025-26లో భారతదేశానికి వచ్చిన మొత్తం ఎఫ్‌డిఐ లలో 25 శాతం ఆంధ్రప్రదేశ్‌కే వచ్చినట్లు ఇటీవల ఫోర్బ్స్ నివేదిక పేర్కొనడం ఏపీ ప్రభుత్వంపై ఇన్వెస్టర్లకు ఉన్న నమ్మకానికి నిదర్శనం. కార్యక్రమంలో కేంద్ర గనులు మరియు బొగ్గు శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి , గనుల శాఖ కార్యదర్శి పీయూష్ గోయల్, వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన మంత్రులు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవం...






**మచిలీపట్నం,కలంకౌంటర్ :** జిల్లా ముఖ్య కేంద్రం మచిలీపట్నంలో లేడి యాంప్తుల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల 56వ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా కళాశాల ప్రాంగణంలో జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉదయం నుండి సంక్రాంతి పండుగను తలపించే విధంగా పిండివంటలు భోగిమంటలు హరిదాసు కీర్తనలు సంక్రాంతి పాటలతో విద్యార్థినిలు ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ లక్ష్మ మాట్లాడుతూ జిల్లాలో ఏకైక మహిళా జూనియర్ కళాశాల మచిలీపట్నంలో ఉందని కార్పొరేట్ కళాశాల కంటే అత్యధికంగా మార్కులు సంపాదించి రాష్ట్రంలో గుర్తింపు పొందిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల మాజీ కమిటీ సభ్యులు లంకి శెట్టి బాలాజీ, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లోగిశెట్టి స్వామి, సిటీ కేబుల్ డైరెక్టర్ కొల్లు జ్ఞాన సాయి ము ఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులు చదువుకుని ఎదగాలని అన్నారు. కళాశాలలో విద్యలో విద్యలో ప్రతిభ కనబరిచిన వారికి క్రీడలలో విజేతలకు బహుమతులను అందజేశారు. బహుదూర్ ప్రత్యేక హరిదాసు వేషంలో అందర్నీ అలరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సుందర లక్ష్మ, విజయ శ్రీ,మమత,హరినాథ్ బాబు,మనోహర్,సురేష్ తదితరులు పాల్గొన్నారు

# మితిమీరిన వేగంతో వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడవద్దు - టీవీఎన్ లక్ష్మి





**కందుకూరు,కలంకౌంటర్ :** 37 వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా శుక్రవారం కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి కార్యాలయము నందు స్కూల్,కాలేజీ బస్సు, ఆటో డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి టీవీ నాగలక్ష్మ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో వారికి వినూత్నంగా కథ రూపంలో ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వారికి అర్థమయ్యేలా వివరిస్తూ రహదారి భద్రత పై అవగాహన కలిగేలా వివరించడం జరిగినది. స్కూల్,కాలేజి డ్రైవర్ సోదరులందరూ కూడా పిల్లలు బస్సు దిగిన తర్వాత సురక్షతంగా రోడ్డు దాటారా లేదో చూసుకున్న తర్వాత మాత్రమే బస్సులు డ్రైవ్ చేయాలని తెలియజేశారు. అదేవిధంగా ఆటో డ్రైవర్ సోదరులనుద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ మీయొక్క వాహనమునకు సంబంధించిన ధ్రువపత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని అదేవిధంగా మితిమీరిన వేగంతో వాహనం నడపరాదని, డ్రైవర్ పక్కన ఎక్స్ట్రా సీటింగ్ ని తొలగిస్తామని, మద్యం సేవించకుండా వాహనం నడుపుతామని, ఎక్కువమంది ప్రయాణికులు ఎక్కించమని బస్ మరియు ఆటో డ్రైవర్ సోదరులందరి చే ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కందుకూరు ఎంవీఐ జె అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్క స్కూల్ బస్సు, ఆటో డ్రైవర్ల వయస్సు రీత్యా అందరూ కూడా ప్రతినెల మీయొక్క కంటి పరీక్షలు, బిపి,షుగర్ పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని, ప్రతి ఒక్క డ్రైవర్ మానసిక ఒత్తిడికి లోనవ్వకుండా ప్రతిరోజు 8 గంటలసేపు నిద్ర పోవాలని తెలియచేశారు. అలాగే ఎక్కువమంది ఆటో డ్రైవర్లు, బస్ డ్రైవర్లు వాహనం నడుపు సమయంలో ఒక్క చేత్తో స్టీరింగ్ ను వాడటం గమనించడం జరిగింది అలా వాహనం నడుపుట వల్ల వాహనం అదుపు తప్పి ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశాలు ఉన్నాయి. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవ్ చేయరాదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక బాధ్యతలో భాగంగా జిల్లా పోలీసు శాఖకు డ్రోన్ అందజేసిన "శారదా సేవా సంఘం" - జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్




**విజయనగరం,కలంకౌంటర్ :** విజయనగరం జిల్లా పోలీస్ శాఖ మరింత సమర్థవంతంగా పనిచేసేందుకు, సామాజిక బాధ్యతలో భాగంగా "విజయనగరం శారదా సేవా సంఘం, శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయం ,శ్రీ పశుపతినాదేస్వర స్వామి ఆలయం" వారు సంయుక్తంగా ముందుకు వచ్చి, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన డ్రోన్ ను జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ కి అందజేసారు. జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ సమక్షంలో "విజయనగరం శారదా సేవా సంఘం, శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయం , శ్రీ పశుపతినాదేస్వర స్వామి ఆలయం" వారు డ్రోన్ను అధికారికంగా జిల్లా పోలీసు శాఖకు అందజేశారు. జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ "శారదా సేవా సంఘం" ప్రెసిడెంట్ జి.శివ కుమార్, సెక్రటరీ సి.హెచ్.శ్రీధర్, వైస్ ప్రెసిడెంట్ జి.శ్రీనివాస్, కమిటీ మెంబెర్స్ కుటుంబరావు, శ్రీనివాస్, నితిన్ మరియు గౌరినాయుడు లను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాటలాడుతూ - డ్రోన్లను నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యక్రమాల కట్టడిలో, ట్రాఫిక్ మానిటరింగ్, పండుగలు, ఉత్సవాలు, ఊరేగింపులు, బందోబస్తులలో విస్తృతంగా వినియోగిస్తున్నామని, సాంకేతికతను ఉపయోగించి ప్రజల భద్రతను మరింతగా బలోపేతం చేయడానికి ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని తెలిపారు. సామాజిక బాధ్యతలో భాగంగా పోలీసు శాఖకు అందించిన ఈ సహకారం అభినందనీయం అని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ దాతలను కొనియాడారు. వితరణ చేసిన డ్రోన్ ను జిల్లా ఎస్పీ విజయనగరం 2వ పట్టణ సిఐ టి.శ్రీనివాసరావుకి అందచేసి నేర నియంత్రణలో విస్తృతంగా వినియోగించాలని ఆదేశాలు జారిచేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి. సౌమ్యలత, విజయనగరం విజయనగరం 2వ పట్టణ సిఐ టి.శ్రీనివాసరావు, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు మరియు ఇతర పోలీసు అధికారులు, శారదా సేవా సంఘం యాజమాన్యం పాల్గొన్నారు

# జూదం,కోడిపండాలు,పేకాట ఆడితే చట్ట పరమైన చర్యలు--- డీఎస్పీ సిహెచ్ వి బాలసుబ్రమణ్యం




**కందుకూరు,కలంకౌంటర్ :** జూదం,పేకాట,కోడి పందేలు నిర్వహించిన వారికి ఆడే వారికి చట్టపరమైన శిక్షలు ఉంటాయని కందుకూరు డిఎస్పి సిహెచ్ వి బాలసుబ్రమణ్యం హెచ్చరించారు. శుక్రవారం డిఎస్పీ కార్యాలయము నందు ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ కోడి పందేలు జంతు క్రూరత్వానికి దారితీస్తాయి, జంతు క్రూరత్వ నివారణ చట్టం కింద నేరమని కోడి పందేలపై బెట్టింగ్ చేయడం, పేకాట, పాచికల ఆటలు, ఆన్లైన్ బెట్టింగ్ యాప్ల వంటి అన్ని రకాల జూదాలు నిషేధించబడ్డాయని అన్నారు. తమ స్థలాల్లో జూదం లేదా కోడి పందేలు జరగనిచ్చిన భూమి / ఇంటి యజమానులు కూడా నిందితులుగా చేర్చబడతారు.ఈ కార్యకలాపాలకు ధనసహాయం, వాహనాలు, ఆశ్రయం కల్పించినవారిపై కూడా కేసులు నమోదు చేయబడతాయి. జూదానికి ఉపయోగించిన నగదు, మొబైల్ ఫోన్లు, వాహనాలు మరియు ఇతర వస్తువులు స్వాధీనం చేయబడతాయి. పునరావృత నేరస్తులపై కఠిన చర్యలు తీసుకుని, నివారణ చర్యలు అమలు చేయబడతాయని తెలిపారు. జూదం వల్ల ఆర్థిక నష్టం, కుటుంబ కలహాలు, సామాజిక సమస్యలు ఏర్పడతాయి. గ్రామీణ ప్రాంతాలు, పట్టణాలు ఇతర ప్రాంతాల్లో పోలీసు నిఘా పెంచబడిందని అన్నారు.ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా ప్రత్యేక బృందాల ద్వారా దాడులు (రైడ్స్) నిర్వహించబడతాయి మొబైల్ యాప్ల లేదా ఇంటర్నెట్ ద్వారా జరిగే ఆన్లైన్ జూదం కూడా నేరమే. డ్రోన్ కెమెరాల ద్వారా అనునిత్యం కందుకూరు సబ్ డివిజన్ పరిధిలో నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని డి.ఎస్.పి తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూరు సిఐ అన్వర్ భాష, గుడ్లూరు సిఐ మంగారావు పాల్గొన్నారు.

# కర్లపాలెం మండలం కట్టవాద గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు పూర్వ విద్యార్థుల సహకారం



**కర్లపాలెం (బాపట్ల జిల్లా),కలంకౌంటర్ :** కర్లపాలెం మండలం కట్టవాద గ్రామంలోని ఎంపీపీ ఎస్ (ఎం పి పి ఎస్) పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు తమ మాతృ పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందించారు. ఈ సందర్భంగా పాఠశాలకు ఒక బీరువా, కుర్చీ--టేబుల్‌ను పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు యాల్లావుల మురళి కి అందజేశారు. సర్పంచి నక్కల శేషాద్రి టేబుల్ అందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి విజయ శ్రీ ముఖ్య అతిథిగా పాల్గొని పూర్వ విద్యార్థుల చేతుల మీదగా పాఠశాలకు ఫర్నిచర్‌ను అందజేశారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల సహకారం ఎంతో ప్రశంసనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పేరలి ఉదయ్ కుమారి, సలగల లావణ్య, కాగిత నాగేశ్వరరావు, మార్పు జోసఫ్, యారం అనీల్ కుమారి, యారం పృథ్వీరాజ్, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు. పూర్వ విద్యార్థుల సేవా భావనకు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు...

# పీఠికాపురాన ముందస్తు సంక్రాంతి కాంతులు

- మూడు రోజుల వేడుకలకు శ్రీకారం చుట్టిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- అచ్చ తెలుగు సంస్కృతిని ఆవిష్కరించిన సంక్రాంతి సంబరాలు
- ఆకట్టుకున్న జానపద కళారూపాలు, శాస్త్రీయ నృత్యరీతులు
- డప్పు శబ్దాలు, కొమ్ముకోయల ఆటలు.. గరగ నృత్యాలు, వీరనాట్య రీతులు, కోలాటాల సందళ్ల మధ్య సంబరం
- గోపూజలు చేసి, హరిదాసుల కీర్తనలు ఆస్వాదించిన పవన్ కళ్యాణ్
- సీమంతం, భోగి పళ్ల మహోత్సవాల్లో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి








**పిఠాపురం,కలంకౌంటర్ :** పీఠికాపురాన సంక్రాంతి సంబరాలు అంబరాన్ని తాకాయి. ప్రతి అడుగు తెలుగింటి సంప్రదాయం, సంస్కృతి ఉట్టిపడగా.. పల్లె పదాలు, ప్రగతి వీచికలు అన్ని ఒకే వేదికపై ఆవిష్కృతం కాగా... డప్పుల శబ్దాల సందళ్లు, పల్లె పడుచుల కోలాటాల కోలాహలం మధ్య స్థానిక శాసన సభ్యులు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహచర మంత్రులతో కలిసి పీఠికాపుర సంక్రాంతి మహోత్సవం పేరిట ఏర్పాటు చేసిన ముందస్తు సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు. సంప్రదాయబద్ధంగా గో ఆరాధన చేసి, రంగవల్లులు తీర్చిదిద్దిన హరివిల్లుల ముంగిట ప్రకృతికి పూజలు నిర్వహించారు. తెలుగు సంస్కృతికి అద్దం పట్టే జానపదుల గీతికలు, శాస్త్రీయ నృత్యాలను ఆహుతులతో కలిసి ఆస్వాదించారు. ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రతి స్టాల్ ను ప్రారంభించి మన హస్తకళల శైలిని పరిశీలించారు. రాష్ట్ర మంత్రులు నాదెండ్ల మనోహర్ పొంగూరు నారాయణ కందుల దుర్గేష్ పవన్ కళ్యాణ్ తో కలసి సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు. పిఠాపురానికి సంక్రాంతిని ముందుగానే తెచ్చిన ఈ సంబరాలు మూడు రోజుల పాటు జరగనున్నాయి. హరిదాసు సంకీర్తనలు, మేళతాళాల మధ్య ఆటలాడే బసవన్నలు, గుండెలపై ధరించిన డప్పుల శబ్దాలతో చిందులేసే తప్పెటగుళ్ల కళాకారుల విన్యాసాలు, లయబద్ధంగా సాగే గరగ నృత్యాలు, శాస్త్రీయ కూచిపూడి నృత్యాలు, చిన్నారుల భవితను కాంక్షంచే భోగిపళ్ల మహోత్సవాలు, ప్రకృతికి జీవాన్నిచ్చే గోమాతల పూజలు, హస్త కళల సోయగాల మధ్య అచ్చ తెలుగు పండుగ సంక్రాంతికి పిఠాపురం నుంచి స్వాగతం పలికారు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ . శుక్రవారం ఉదయం గం. 10.30 నిమిషాలకు పిఠాపురంకి చేరుకున్న పవన్ కళ్యాణ్ కి శాస్త్రీయ కూచిపూడి నృత్యకళాకారులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు.

**థింసా కళాకారులతో పదం కలిపిన పవన్ కళ్యాణ్..** తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా ఏర్పాటు చేసిన కళారూపాలు తిలకిస్తూ పవన్ కళ్యాణ్ ముందుకు కదిలారు. ఆ కళా రూపాలు ఉప ముఖ్యమంత్రిను విశేషంగా ఆకట్టుకున్నాయి. పల్లెపడుచుల కోలాటాలు, వీర నాట్యాలు, గిరిజన సంప్రదాయాలకు అద్దం పట్టే కొమ్ము కోయల సందళ్లు అడుగడుగునా స్వాగతం పలుకగా పవన్ కళ్యాణ్ కళాకారులతో మమేకమవుతూ.. ఆసక్తిగా తిలకిస్తూ కళాకారులను పేరు పేరునా పలుకరిస్తూ.. వారితో ఫొటోలు దిగుతూ ముందుకు సాగారు. ప్రతి సంప్రదాయం గురించి ఆరా తీస్తూ వారి కళాకారుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. గిరిజన సంప్రదాయ నృత్యం థింసా కళాకారులతో కలిసి పదం కలిపి నృత్యం చేశారు.

**హరిదాసులకు స్వయంపాక దానం..** సంక్రాంతి మహోత్సవ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఇంటి ముంగిట రంగవల్లుల హరివిల్లులను తిలకిస్తూ, హరిదాసుల సంకీర్తనలు విన్నారు. సంప్రదాయబద్ధంగా ధాన్యం, ధనం, కూరగాయలు, పండ్లతో కూడిన స్వయంపాక దానం చేశారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమీకృత వ్యవసాయ స్టాల్ ను పరిశీలించారు. వరితోపాటు విభిన్న జాతుల సిరిధాన్యాల వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు.

**రాట్నం వడుకుతూ..** చేనేత, జౌళి, చేతివృత్తులు, మహిళా, శిశు సంక్షమ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పవన్ కళ్యాణ్ సందర్శించారు. చేనేత కళాకారులను పలుకరించి స్వయంగా రాట్నం వడికి, మగ్గాన్ని పరిశీలించారు. జౌళి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేనేత వస్త్రాలను స్టాళ్లను తిలకించారు. ఉప్పాడ చీరలు, కలంకారీ తదితర వస్త్రాల మీద అద్దిన కళలు పవన్ కళ్యాణ్ ని ఆకట్టుకున్నాయి. నేతన్నలు ప్రత్యేకంగా రూపొందించిన కోటును ధరించి వారిని ఉత్సాహపరిచారు. తోలు బొమ్మల కళాకారులతో ముచ్చటించారు. లేపాక్షి స్టాల్ లో శ్రీనివాసుని ప్రతిమలను తిలకించారు. అనంతరం గర్భిణి స్త్రీలకు పవన్ కళ్యాణ్ శ్రీమంతం వేడుక నిర్వహించారు. అదే స్టాల్ లో చిన్నారులకు బోగి పళ్లు పోసి చిరాయుష్షు కలగాలని ఆశీర్వదించారు. ఏటికొప్పాక లక్క బొమ్మలు, బొబ్బిలి వీణలను పరిశీలించారు. వీణతో తంత్రిని మీటి సంగీత ధ్వనులను ఆస్వాదించారు. రాష్ట్రంలో పర్యాటక కేంద్రాలు, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తూ ఏర్పాటు చేసిన పర్యాటక శాఖ స్టాల్ ను సందర్శించారు. శాసన మండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ , కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ , డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి, పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ ఛైర్మన్ కళ్యాణం శివశ్రీనివాస్ , పౌరసరఫరాల సంస్థ ఛైర్మన్ తోట సుధీర్, జానపద కళలు, సృజనాత్మక అకాడమీ ఛైర్మన్ వంపూరి గంగులయ్య, మాజీ శాసన సభ్యులు ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ, నియోజకవర్గ బీజేపీ ఇంఛార్జ్ కృష్ణంరాజు, ఏఎంసీ ఛైర్మన్ వాకపల్లి దేవి, జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ అపూర్వ భరత్, ఎస్పీ బిందు మాధవ్, నటులు హైపర్ ఆది, ఆర్ కే సాగర్ తదితరులు పాల్గొన్నారు.


















Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com